# శవానికి ఆకలి

— లక్కోజు రాజా గణేష్

రాము గుమ్మం దగ్గరే నిలుచుండి పోయాడు. ఇంట్లో, గుడ్డి దీపం వెలుగులో తల్లి శాంతమ్మ ఒక్క మంచంపై దైన్యంగా పడి ఉండటం చూస్తూ, గుమ్మం దగ్గరే నిలుచుండి పోయాడు రాము.

శాంతమ్మ దగ్గలేక, దగ్గలేక దగ్గుతుంటే. కుక్కిమంచం నేనే గొప్పన్నట్లు ఊగుతుంది. ఊరినీ తల్లినీ వదిలి పోయినందుకు పశ్చాత్తాపంతో కృంగిపోతున్న రాము. గుమ్మం దగ్గరే చూస్తూ నిలుచుండి పోయాడు.

కచ్చికల కుంపట్లో ఉమ్ముతూ గుమ్మం వెలుపలికి చూసిన శాంతమ్మ "ఎవరూ? ఎవరది?" అంది నీరసంగా.

"............"

"ఎవరు బాబూ! మాట్లాడవేం?" గొంతు పెగుల్చుకుని గట్టిగా అడిగిందామె.

"నేనమ్మా! రాముని..." కళ్ళనీళ్ళు కక్కుకుంటూ గద్గదికంగా చెప్పాడు రాము

"రామూ! రామూ!" ఉప్పొంగిన ఆనందంతో గాబరాగా లేవబోయి పడిపోబోయిందామె. రామూ ఒక్కుదుటున పట్టుకుని, మంచంపై చేరవేసి మౌనం వహించాడు రాము.

నిశ్శబ్దాన్ని చీలుస్తూ ప్రవేశించింది హోరు గాలి హోరుగాలికి గూట్లో దీపం రెప రెపా కొట్టుకుంది శాంతమ్మ రాము ... ంతా నిమురుతూ "రామూ! ఎంతగా చిక్కి పోయావో! వెర్రితండ్రి" అంది.

రామూ మౌనం వహించాడు

రామూ కన్నీళ్ళు తుడిచింది శాంతమ్మ.

"రామూ! ముష్టి ముప్పయి రూపాయల్తో నన్నొదిలి ఎందుకు పోయావురా నీది కానిది ఈ లోకంలో నాదన్నది మరేముందిరా! .... నాకు నీకంటే గొప్పది ఈ లోకంలో ఏదీలేదు బాబూ! .... పొట్ట కూటి కోసం అమ్మను వదిలిపోనని మాటివ్వు బాబూ!" శాంతమ్మ కన్నీరు మున్నీరై చేయి చాపింది

రామూ స్తబ్దుడయ్యాడు

ఆ క్షణంలో ఆమె కన్నబిడ్డ కాదు మరెవ్వరైనా చూసి జాలిపడని వారుండరు. శాంతమ్మ కళ్ళలోకి చూశాడు రాము ఆమె కళ్ళలో కన్నీటి బిందువులు మెరిశాయి ఆ మెరుపుల్లో మాతృత్వపు మమతలు గోచరించాయి. అదే క్షణంలో ఈదురుగాలి దూసుకు వచ్చి "అమ్మ"న్న మాట ధ్వనించింది. ధ్వని ప్రతిధ్వనించింది. శాంతమ్మ చేయి చాపింది.

రామూ చేయి శాంతమ్మ చేయిని స్పృశించింది.

ప్రకృతి పులకరించింది. మాతృత్వపు మమతలో క్షమ ఎంత చల్లగా ఉంటుందో, హాయిగా ఉంటుందో, మరెంత ప్రశాంతంగా ఉంటుందో చవి చూశాడు రాము.

రామూ తండ్రి ప్రేమను నోచుకోలేదు. తల్లి ప్రేమ అంతమై పోతుందేమోనన్న భయం, ఆందోళన, ఆవేదన తలచుకుంటున్న కొద్దీ తీవ్ర రూపం దాలుస్తోంది.

అసలు ఏసుదెబ్బలు వాలుతుంటేనా ???

ఆశా నిరాశల నడుమ సంఘర్షణలా గుడ్డి దీపం వెలుగుతూ సన్నగిల్లుతున్నది. పాచిపని చేసి వచ్చిన రామూ చెల్లెలు లక్ష్మి

దుడుకుగా రాయాసి చాలించాడి. వెన్నుకంటి పెద్దకర్ర పొట్టను కుడి చేత్తో అదిమి పట్టి ఉంది. వాస్తవం మరిచి నిద్ర పోతోంది దోమలు వీర విహారం చేస్తుంటే ...లు కుతి తీర్చుకుంటున్నాయి!!!

కష్టపడేవాడికి కడుపు నిండని వ్యవస్థ! తిన్నదరగాలంటే పని దొరకని వ్యవస్థ! సామాన్య ప్రజానీకం కష్టాలే, కన్నీళ్ళే తోబుట్టువులుగా కాలం వెళ్ళబుచ్చే ఈ వ్యవస్థ మారే దెప్పుడు? రామూ ఇంట్లో మారిన పరిస్థితుల్ని ఆలోచించి విచారించడం తప్ప వేనువెంటనే ఏమీ చేయలేక పోయాడు

కాటికి కాళ్ళు చాపుకొని, తన కోసం కళ్ళలో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్న "అమ్మ" ఇంకా బ్రతకాలి. తన కష్టం తినాలి. ఇలా వస్తుల్తో ఇహ కృంగి పోవడానికి వీల్లేదు!

భగవంతుడా! నాకేమి ఇవ్వొద్దు! మా అమ్మను మాత్రం మాకు దక్కించు! మా అమ్మ ఒళ్ళో ఎన్ని బాధలయినా భరిస్తూ గడపగలం! మనసులో మొక్కుకున్నాడు రాము. భగవంతుడసలున్నాడో? లేదో? ఉంటే అతనికి వినపడిందో? లేదో?.

రామూ గోడు శాంతమ్మకు వినపడింది.

రామూ! ఇంకా నిద్రపోలేదూ? అవున్లే! కడుపు నలనల కాగిపోతుంటే నిద్రెలా వస్తుంది? చచ్చేముండని నాకే ఇంతాకలేస్తుందే? వయసులో ఉండి అన్ని ముచ్చటలూ తీర్చుకోవల్సిన నా బంగారు తండ్రి నీకెలా నిద్రపడ్తుంది?"

రేపనేది భయంకరంగా ఉన్నా, రేపటి నుంచి ఏకూలి చేసయినా ఆకలిని విధించాలనే నిశ్చయంతో నిద్రాదేవి ఒళ్ళో జారుకున్నాడు రాము.

లక్ష్మి ఒక్కుదుటన లేచి కూర్చుంది. గ్లాసుడు నీళ్ళు ఒక్క గుక్కలో మింగి, మంచంపై దొర్లుతున్న శాంతమ్మను చూసి, "అసలే జబ్బు మనిషివి! ఆ కాస్తన్నం అన్నయ్యకే పెట్టావ్, ఆకల్తో నిద్రెలా పడ్తుందే? సగం తినవే అని మొత్తుకున్నా విన్లేదు!" కోపంగా అంది లక్ష్మి.

## కలసి ముందు కడుగేస్తే....

పన్నుల బరువులు మోస్తూ
వెన్ను వంచి నడవాలా?
పంపకులు ఎదురైతే
వంగి వంగి మొక్కాలా?
కష్టార్జితమును దోచే
గూండాలను పెంచాలా?
దోపిడీని ప్రోత్సహించే
దొంగపాలనసే మెచ్చాలా?
బ్రతుకంతా భయం భయంగా
బానిసగా జీవించాలా?
"...............'
కడుపు కాలినోళ్ళంతా
కలిసి ముందుకడుగేస్తే
బలిసినోళ్ళ బ్రతుకులే
భగ్గుమని మండిపోవా?

—పురాణం రామచంద్ర

"లక్ష్మీ ! నీకు తెలిసమ్మా !"

"నీకు ఆకలనికూడా నాకు తెలిదేమిటి ?"

"అది సరేనమ్మా ! అన్నయ్యేదు ఇహపై జాగ్రత్తగా చూసుకుంటానని మాటియ్యమ్మా."

"అలాగేలేమ్మా ! ఏమిటిది కొత్తగా."

"లక్ష్మీ ! పడుకోమ్మా !"

గోడకు వ్రేలాడుతున్న దేముని పటానికి మనసులో మొక్కుకుని, కాంతమ్మ పరిస్థితి అర్థం కాక తుంగ చాపపై మేను వాల్చింది లక్ష్మి

నిద్రనుండి మేల్కొన్న రాము రాళ్ళ పనిలో కెళ్ళాలని నిశ్చయించుకున్నాడు. లక్ష్మి కాంతి నిలయంలో పాచి పనికని వెళ్ళిపోయింది. కాంతమ్మ మంచంపై నిద్రలో మూల్గుతూ 'ఆకలి' అని అస్పష్టంగా అంటుంది.

రాము వడి వడిగా నడుస్తున్నాడు.

కారుల్లో తిరగాలని, ఇంద్ర భోగాలనుభవించాలని, ఊహల్లోనున్న రాము .... చెల్లెలు పెళ్ళికోసం అమ్మ దాచిన సొమ్ము దొంగిలించి పేకాడాడు. పేకాటలో లక్షలు గడించాలనుకున్నాడు. డబ్బుతో లోకంలో అన్నీ పొందాలనుకున్నాడు. ఫలితం !

ఓటమి !

ఊరూరూ తిరిగి యిల్లు చేరుకున్నాడు.

కష్టపడినా కడుపు నింపుకోలేని చెల్లెలు !

తన కోసం బేజారై పక్షవాతంతో కొనూపిరుంచుకున్న తల్లి !

అప్పటివరకూ ఊహించనివి భూతద్దం లోంచి చూస్తున్నట్లు కళ్ళముందు కనిపించాయి. 'తప్పంతా నీదే....తప్పంతా నీదే!' మనసు పదే పదే చెప్పిపొడుస్తూంది.

పిల్లలు, మొండిమొలల్తో ఆటలాడేందుకే తెల్లవారిందన్నట్లు మురికిగుంట దగ్గరకు చేరారు. కొళాయి దగ్గర గాజుల గలగలలు, రోదిస్తున్న మేస్త్రీలు, టి కొట్టు దగ్గర నవ్వులూ ఏమీ పట్టనం లేదు రాముకి. రాళ్ళపనిలో చేరాలి ! నందు మలుపు తిరిగాడు రాము.

శేర్ ఎదురు కోసం నిరీక్షిస్తున్నాడు. రాము అతనికి ఇబ్బంది కలిగించానేమోనని ఇబ్బంది పడ్డాడు.

"ఏయ్ ! ఉంగరం కాల్వ పడిపోనాది ! తీసిస్తావా ! రూపాయిస్తా !" రాము నుద్దేశించి అడిగాడు శేర్

అడిగిందేతడవుగా కాలవలోకి దిగాడు రాము ఎంత దేవుతున్నా మురికి గాజు పెంకులూ, రాళ్ళూ చెత్తాచెదారం తప్ప ఉంగరం దొరకలేదు. వెయికళ్ళ చేసుకు చూస్తున్నాడు శేర్ పట్టుదల బిగుసుకుంది. దొరికింది ! రాముకి రూపాయి శేర్‌కి ఉంగరం దొరికింది. శేర్ ముఖం విప్పారింది. శేర్‌గారింటి దగ్గరే కాళ్ళూచేతులూ కడుక్కొని రూపాయందుకోబోయాడు. రూపాయి గాలికి ఎగిరిపోయింది కాగితాన్ని ఎగిరెగిరెళ్ళి అందుకున్నాడు రాము

చిప్పకూడు చిట్టమ్మ దగ్గర రూపాయన్నం తీసుకుని, పొట్లాంతో ఇంటి ముఖం పట్టాడు రాము "ఆకలి" అన్న కాంతమ్మ మూల్గు చెవుల్లో మారు మ్రోగుతున్నట్లు అన్నం పొట్లాంచే జారింది ఎడమ కన్ను దిరింది అనుకున్న సమయానికి ముందుగానే ఇల్లు చేరుకున్నాడు.

"అమ్మా !" అని రోదిస్తున్నది లక్ష్మిని గమనించలేదు. ఆగిపోయిన ఆమె గుండెలపై, దుఃఖంతో పగిలిన తన గుండెల్ని అదుముకొని "అమ్మా ! ఆకలాకలంటూ చనిపోయావె ! తినమ్మా ! తినమ్మా ! తినమ్మా ! తినమ్మా !" అంటూ పిచ్చాడిలా అన్నం శవం నోట్లో కుక్కుతున్నాడు రాము.

"పాపం ! పిచ్చిమాలోకం ! శవానికాకలేస్తుందా !"